భారతీయ రిజర్వు బ్యాంకు

RESERVE BANK OF INDIA

www.rbi.org.in

ఆర్.బి.ఐ/2014-15/573

యఫ్.ఐ.డి.డి./సీ.ఓ.ప్లాన్.బీసీ.54/04.09.01/2014-15 ఏప్రిల్ 23, 2015

చైర్మన్ / మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈఓ
అన్ని షెడ్యూల్డు వాణిజ్య బ్యాంకులు,
(ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు మినహాయించి)

డియర్ సర్ / మేడమ్,

**ప్రాధాన్యతా రంగాలకు ఋణాలు – లక్ష్యాలు మరియు వర్గీకరణ**

ప్రాధాన్యతా రంగాలకు ఋణాలకై ప్రస్తుతం ఉన్నటువంటి మార్గదర్శకాల పునఃపరిశీలనార్థం జులై 2014 వ సంవత్సరంలో ఒక అంతర్గత వర్కింగ్ గ్రూప్ (IWG) ఏర్పాటు చేయబడింది. సలహాల కొరకై వర్కింగ్ గ్రూప్ (IWG) నివేదికను పబ్లిక్ డొమైన్ నందు ఉంచబడింది. ఇందుమూలంగా భారత ప్రభుత్వం, బ్యాంకులు మరియు తదితర స్టేక్-హోల్డర్స్ నుంచి వచ్చిన సూచనలను మరియు సలహాలను పరిగణనలోకి తీసుకుని వర్కింగ్ గ్రూప్ (IWG) సిఫారసులు పరిశీలింప బడినాయి. మరియు ప్రాధాన్యతా రంగాలకు ఋణాలు – లక్ష్యాలు మరియు వర్గీకరణ గురించి 2014 సంవత్సరం జులై ఒకటవ తేదీ మాస్టర్ సర్క్యులర్ ఆర్.పీ.సీ.డి. సీ.ఓ.ప్లాన్.బీసీ.10/04.09.01/2014-15 లో పేర్కొన్న మార్గదర్శకాల స్థానం లో సవరించిన మార్గదర్శకాలను జారీ చేస్తున్నారు.

2. ఈ మార్గదర్శకాల ముఖ్యాంశాలు ఈ క్రింద పేర్కొనబడినాయి:-

(అ) **ప్రాధాన్యతా రంగం లోని వర్గాలు (క్యాటగరీలు):** ఇపుడున్న వర్గాలకు అదనంగా, మధ్యస్థమైన (మీడియం) సంస్థలు, సాంఘిక (సోషల్) మౌళిక సదుపాయాల కల్పన మరియు పునరుద్ధరణీయ శక్తి (రెన్యూవబుల్ ఎనర్జీ) ప్రాధాన్యతా రంగంలో భాగం అవుతాయి.

(ఆ) **వ్యవసాయం:** ప్రత్యక్ష మరియు పరోక్ష వ్యవసాయం మధ్యయున్నవ్యత్యాసము తొలగించబడినది.

(ఇ) **చిన్న మరియు సన్నకారు రైతాంగం:** వ్యవసాయరంగం లో, చిన్న మరియు సన్నకారు రైతాంగం నకు ఋణాల లక్ష్యం అడ్జస్టెడ్ నెట్ బ్యాంక్ క్రెడిట్ (ANBC) లేదా క్రెడిట్ ఈక్విపేలేంట్ అమౌంట్ ఆఫ్ ఆఫ్-బ్యాలెన్స్ షీట్ ఎక్స్పోజరు (CEOBE) లలో 8 (ఎనిమిది) శాతం ఏదైతే ఎక్కువవో దానిని, దశలలో అంటే మార్చి 2016 సంవత్సరం నాటికి 7 శాతంగా మరియు మార్చి 2017 సంవత్సరం నాటికి 8 శాతంగా చేరుకోవాలని నిర్దేశించబడినది.

(ఈ) **సూక్ష్మ సంస్థలు (మైక్రో ఎంటర్ప్రైజెస్)** : సూక్ష్మ సంస్థల (మైక్రో ఎంటర్ప్రైజెస్) కు ఋణాల లక్ష్యం అడ్జస్టెడ్ నెట్ బ్యాంక్ క్రెడిట్ (ANBC) లేదా క్రెడిట్ ఈక్విపేలేంట్ అమౌంట్ ఆఫ్ ఆఫ్-బ్యాలెన్స్ షీట్ ఎక్స్పోజరు (CEOBE) లలో 7.5 (ఏడున్నర) శాతం ఏదైతే ఎక్కువవో దానిని, దశలలో అంటే మార్చి 2016 సంవత్సరం నాటికి 7 శాతంగా మరియు మార్చి 2017 సంవత్సరం నాటికి 7.5 శాతంగా చేరుకోవాలని నిర్దేశించబడినది.

(ఉ) బలహీన వర్గాలకు ఋణాల లక్ష్యం, అడ్జస్టెడ్ నెట్ బ్యాంక్ క్రెడిట్ (ANBC) లేదా క్రెడిట్ ఈక్విపేలేంట్ అమౌంట్ ఆఫ్ ఆఫ్-బ్యాలెన్స్ షీట్ ఎక్స్పోజరు (CEOBE) లలో 10 (పది) శాతం ఏదైతే ఎక్కువవో అది, లో ఎటువంటి మార్పు లేదు.

(ఊ) **విదేశీ బ్యాంకులకు లక్ష్యం:** ప్రాధాన్యతా రంగాల ఋణాల లక్ష్యాలు మరియు వ్యవసాయం మరియు బలహీన వర్గాలకు ఉప లక్ష్యాలను (సబ్-టార్గెట్ లను) ఇప్పటికే కలిగియున్న ఇరవై గాని అంతకు మించి గాని బ్రాంచిలను కలిగియున్న విదేశీ బ్యాంకులు, ఆయా లక్ష్యాలను మార్చి 31, 2018 వ తేదీ నాటికి చేరుకోవడానికై, వారిచే

సమర్పించబడిన కార్య ప్రణాళికలు రిజర్వ్ బ్యాంకు వారిచే ఆమోదం పొందబడాలి. చిన్న మరియు సన్నకారు రైతులు మఱియు సూక్ష్మ సంస్థలకు నిర్దేశించబడిన ఋణాల ఉప లక్ష్యాలు (సబ్-టార్గెట్స్) 2017 వ సంవత్సరంలో సమీక్ష తర్వాత, 2018 పర్యంతం నుండి వర్తిస్తాయని నిర్దేశించబడింది. ఇరవై కన్నా తక్కువగా బ్రాంచిలను కలిగియున్న విదేశీ బ్యాంకులకు ప్రాధాన్యతా రంగాలకు ఋణాల మొత్తం లక్ష్యం, అడ్జస్టెడ్ నెట్ బ్యాంక్ క్రెడిట్ (ANBC) లేదా క్రెడిట్ ఈక్వివేలేంట్ అమౌంట్ ఆఫ్ ఆఫ్-బ్యాలెన్స్ షీట్ ఎక్స్పోజరు (CEOBE) లలో 40 (నలభై) శాతంగా ఏదైతే ఎక్కువవో అది, 2019-2020 సంవత్సరం నాటికి ఇతర బ్యాంకులతో సమానంగా చేరబోతోంది. మరియు ఈ బ్యాంకులకు ఉప లక్ష్యాలు (సబ్-టార్గెట్ లు), ఒకవేళ 2020 పర్యంతం నుండి వర్తింపజేస్తే, తగిన సమయంలో నిశ్చయించబడతాయి.

(ఎ) ఆహార మరియు వ్యవసాయ-శుద్ధి యూనిట్లకు ఇచ్చే బ్యాంకు ఋణాలు వ్యవసాయం లో భాగం అవుతాయి.

(ఏ) ఎగుమతి రంగానికి ఋణాలు: ఇరవై కన్నా తక్కువగా బ్రాంచిలను కలిగియున్న విదేశీ బ్యాంకులు ఎగుమతి రంగానికి ఇచ్చేటువంటి ఋణాలు, వారి వారి అడ్జస్టెడ్ నెట్ బ్యాంక్ క్రెడిట్ (ANBC) లేదా క్రెడిట్ ఈక్వివేలేంట్ అమౌంట్ ఆఫ్ ఆఫ్-బ్యాలెన్స్ షీట్ ఎక్స్పోజరు (CEOBE) లలో 32 (ముప్పై రెండు) శాతం వరకు ఏదైతే ఎక్కువవో అది, ప్రాధాన్యతా రంగం లో భాగంగా అర్థమౌతాయి. ఇతర బ్యాంకులకైతే, ఎగుమతి రంగం లో గత సంవత్సరం సంబందిత పర్తింపు తేదీ పైబడిఉన్న ఋణాల వృద్ధి, వారి అడ్జస్టెడ్ నెట్ బ్యాంక్ క్రెడిట్ (ANBC) లేదా క్రెడిట్ ఈక్వివేలేంట్ అమౌంట్ ఆఫ్ ఆఫ్-బ్యాలెన్స్ షీట్ ఎక్స్పోజరు (CEOBE)లో 2 (రెండు) శాతం వరకు, ఏదైతే ఎక్కువవో దానిని, ప్రాధాన్యతా రంగం పరిగణనలోనికి తీసుకోబడుతుంది.

(ఐ) ప్రాధాన్యతా రంగం క్రింద అర్హత కొఱకు హౌసింగ్ ఋణాల మరియు మైక్రో ఫైనాన్స్ సంస్థలు ఋణాల పరిమితులు సవరించ బడినాయి.

(ఒ) ప్రాధాన్యతా రంగం నకు ఋణాల సాధ్యాసాధ్యాలను, ఇపుడున్న వార్షిక ప్రాతిపదికకు బదులు, త్రైమాసిక సగటు ఆధారంగా 2016-17 నుండి సంబంధిత సంవత్సరం చివరలో అంచనా వేయబడతాయి.

సవరించిన మార్గదర్శకాలు ఈ సర్క్యులర్ తేదీ నుండి అమలులోకి వస్తాయి. ఈ తేదీకి పూర్వం జారీచేసిన మార్గదర్శకాలక్రింద మంజూరైన ప్రాధాన్యతా రంగం ఋణాలు వాటి వాటి తిరిగి చెల్లింపు/ గడువు/ రెన్యూవల్ వరకు ప్రాధాన్యతా రంగం క్రిందనే వర్గీకరించబడుతాయి.

మీ విధేయులు

(ఏ. ఉద్గాట)

ప్రిన్సిపల్ చీఫ్ జనరల్ మేనేజర్

I. ప్రాధాన్యతా రంగం లోని వర్గాలు (క్యాటగరీలు)

(i) వ్యవసాయ రంగం

(ii) సూక్ష్మ, చిన్న మరియు మధ్యస్థ సంస్థలు (మైక్రో, చిన్న మరియు మీడియం సంస్థలు)

(iii) ఎగుమతి రంగానికి ఋణం (ఎక్స్పోర్ట్ క్రెడిట్)

(iv) విద్యా రంగం

(v) గృహనిర్మాణం (హౌసింగ్)

(vi) సాంఘిక (సోషల్) మౌళిక సదుపాయాల కల్పన

(vii) పునరుద్ధరణీయ శక్తి (రెన్యూవబుల్ ఎనర్జీ)

(viii) ఇతరములు (అదర్స్)

పై వర్గాల క్రింద యోగ్యమైన కార్యక్రమాల వివరాలు III వ పేరా లో విశదీకరించబడినాయి.

II. ప్రాధాన్యతా రంగం నకు లక్ష్యాలు / ఉప లక్ష్యాలు

(i) ఇండియాలో పనిచేస్తున్న షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులకు నిర్దేశించిన ప్రాధాన్యతా రంగాల ఋణాలకై లక్ష్యాలు మరియు ఉప లక్ష్యాలు ఈ దిగువన ఇవ్వబడినవి:

| వర్గాలు (క్యాటగరీలు) | దేశీయ షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు మరియు ఇరవై గాని అంతకుమించి బ్రాంచిలను కలిగియున్న విదేశీ బ్యాంకులు | ఇరవై కన్నా తక్కువ బ్రాంచిలను కలిగియున్న విదేశీ బ్యాంకులు |
|---|---|---|
| మొత్తం ప్రాధాన్యతా రంగం | అడ్జస్టెడ్ నెట్ బ్యాంక్ క్రెడిట్ {సబ్- పేరా (iii) లో నిర్వచించబడిన ANBC} లేదా క్రెడిట్ ఈక్వివేలేంట్ అమౌంట్ ఆఫ్ ఆఫ్-బ్యాలెన్స్ షీట్ ఎక్స్పోజరు (CEOBE) లలో 40 (నలభై) శాతం ఏదైతే ఎక్కువవో అది.<br>ఇరవై గాని అంతకు మించి గాని బ్రాంచిలను కలిగియున్న విదేశీ బ్యాంకులు ప్రాదాన్యతా రంగం మొత్తం లక్ష్యాన్ని అయిదు | అడ్జస్టెడ్ నెట్ బ్యాంక్ క్రెడిట్ {సబ్- పేరా (iii) లో నిర్వచించబడిన ANBC} లేదా క్రెడిట్ ఈక్వివేలేంట్ అమౌంట్ ఆఫ్ ఆఫ్-బ్యాలెన్స్ షీట్ ఎక్స్పోజరు (CEOBE) లలో 40 (నలభై) శాతం ఏదైతే ఎక్కువవో దానిని, |

| | | |
|---|---|---|
| | సంవత్సరాలలో ఏప్రిల్ 1, 2013 తేదీ నుండి మార్చి 31, 2018 తేదీ లోపున, రిజర్వ్ బ్యాంకు వారిచే అనుమతి పొందబడిన వారి సమర్పిత కార్యాచరణ ప్రణాళిక ప్రకారం, చేరుకోవాల్సియుంటుంది. | దిగువన సబ్-పేరా (ii) లో సూచించిన విధంలో 2020 సంవత్సరం నాటికి దశలలో చేరబడాలి. |
| వ్యవసాయ రంగం | అడ్జస్టెడ్ నెట్ బ్యాంక్ క్రెడిట్ (ANBC) లేదా క్రెడిట్ ఈక్వివేలేంట్ అమౌంట్ ఆఫ్ ఆఫ్-బ్యాలెన్స్ షీట్ ఎక్స్పోజరు (CEOBE) లలో 18 (పద్దెనిమిది) శాతం ఏదైతే ఎక్కువవో అది.<br>వ్యవసాయ రంగం లక్ష్యం అయిన ఈ 18 శాతం లో, అడ్జస్టెడ్ నెట్ బ్యాంక్ క్రెడిట్ (ANBC) లేదా క్రెడిట్ ఈక్వివేలేంట్ అమౌంట్ ఆఫ్ ఆఫ్-బ్యాలెన్స్ షీట్ ఎక్స్పోజరు (CEOBE) లలో 8 (ఎనిమిది) శాతం ఏదైతే ఎక్కువవో దానివరకు చిన్న మరియు సన్నకారు రైతాంగంనకు దశలలో అంటే మార్చి 2016 సంవత్సరం నాటికి 7 శాతంగా మరియు మార్చి 2017 సంవత్సరం నాటికి 8 శాతంగా చేరుకోవాలని నిర్దేశించబడినది.<br>ఇరవై గాని అంతకు మించి గాని బ్రాంచిలను కలిగియున్న విదేశీ బ్యాంకులు, వ్యవసాయ రంగం లక్ష్యం ను అయిదు సంవత్సరాల పరిధిలో ఏప్రిల్ 1, 2013 తేదీ నుండి మార్చి 31, 2018 తేదీ లోపున, రిజర్వ్ బ్యాంకు వారిచే అనుమతి పొందబడిన వారి సమర్పిత | - వర్తింపు లేదు - |

| | | |
|---|---|---|
| | కార్యాచరణ ప్రణాళిక ప్రకారం, చేరుకోవాల్సియుంటుంది. చిన్న మరియు సన్నకారు రైతులకు నిర్దేశించబడిన ఋణాల ఉప లక్ష్యాలు (సబ్-టార్గెట్స్) 2017 వ సంవత్సరంలో సమీక్ష తర్వాత, 2018 పర్యంతం నుండి వర్తిస్తాయి. | |
| సూక్ష్మ సంస్థలు (మైక్రో ఎంటర్ప్రైజెస్) | అడ్జస్టెడ్ నెట్ బ్యాంక్ క్రెడిట్ (ANBC) లేదా క్రెడిట్ ఈక్వివేలేంట్ అమౌంట్ ఆఫ్ ఆఫ్-బ్యాలెన్స్ షీట్ ఎక్స్పోజరు (CEOBE) లలో 7.5 (ఏడున్నర) శాతం ఏదైతే ఎక్కువవో దానిని, దశలలో అంటే మార్చి 2016 సంవత్సరం నాటికి 7 శాతంగా మరియు మార్చి 2017 సంవత్సరం నాటికి 7.5 శాతంగా చేరుకోవాలి.<br><br>ఇరవై గాని అంతకు మించి గాని బ్రాంచిలను కలిగియున్న విదేశీ బ్యాంకులకు సంబంధించి, సూక్ష్మ సంస్థలకు నిర్దేశించబడిన ఋణాల ఉప లక్ష్యం (సబ్-టార్గెట్) 2017 వ సంవత్సరంలో సమీక్ష తర్వాత, 2018 పర్యంతం నుండి వర్తిస్తుంది. | - వర్తింపు లేదు - |
| బలహీన వర్గాలకు ఋణాలు | అడ్జస్టెడ్ నెట్ బ్యాంక్ క్రెడిట్ (ANBC) లేదా క్రెడిట్ ఈక్వివేలేంట్ అమౌంట్ ఆఫ్ ఆఫ్-బ్యాలెన్స్ షీట్ ఎక్స్పోజరు (CEOBE) లలో 10 (పది) శాతం ఏదైతే ఎక్కువవో అది.<br>ఇరవై గాని అంతకు మించి గాని బ్రాంచిలను | - వర్తింపు లేదు - |

| | | |
|---|---|---|
| | కలిగియున్న విదేశీ బ్యాంకులు, బలహీన వర్గాలకు ఋణాల లక్ష్యం ను అయిదు సంవత్సరాల పరిమితి లో ఏప్రిల్ 1, 2013 తేదీ నుండి మార్చి 31, 2018 తేదీ లోపున, రిజర్వ్ బ్యాంకు వారిచే అనుమతి పొందబడిన వారి సమర్పిత కార్యాచరణ ప్రణాళిక ప్రకారం, చేరుకోవాల్సియుంటుంది. | |

(ii) ఇరవై కన్నా తక్కువగా బ్రాంచిలను కలిగియున్న విదేశీ బ్యాంకులు ప్రాధాన్యతా రంగాలకు ఋణం సంబంధించి మొత్తం లక్ష్యం అయిన 40 శాతంను ఈ దిగువన పేర్కొనిన విధంగా దశలలో చేరుకోవాలి:

| ఆర్థిక సంవత్సరం | ప్రాధాన్యతా రంగాలకు ఋణం సంబంధించి మొత్తం లక్ష్యం శాతం - ANBC లేక క్రెడిట్ ఈక్వివేలేంట్ అమౌంట్ ఆఫ్ ఆఫ్-బ్యాలెన్స్ షీట్ ఎక్స్పోజరు లలో ఏదైతే ఎక్కువవో దానిని . |
|---|---|
| 2015-16 | 32 |
| 2016-17 | 34 |
| 2017-18 | 36 |
| 2018-19 | 38 |
| 2019-20 | 40 |

ఎగుమతి రంగం గాకుండా ఇతర రంగాలకు 2016-17 సంవత్సం నుండి 2019-20 సంవత్సం వరకు, ప్రతి సంవత్సం ANBC లో 2 శాతం ను ప్రాధాన్యతా రంగాలకు ఋణం సంబంధించి అదనపు లక్ష్యం గ సాధించాలి. ఈ బ్యాంకులకు ఉప లక్ష్యాలు (సబ్-టార్గెట్ లు) ఒకవేళ 2020 పర్యంతం నుండి వర్తింపజేస్తే, తగిన సమయంలో నిశ్చయించబడతాయి.

(iii) ప్రాధాన్యత రంగం లక్ష్యాలు మరియు ఉప లక్ష్యాల సాధన లెక్కింపు అనేది గత సంవత్సరం సంబందిత పర్తింపు తేదీ నాటి ANBC లేదా క్రెడిట్ ఈక్విపేలేంట్ అమౌంట్ ఆఫ్ ఆఫ్-బ్యాలెన్స్ షీట్ ఎక్స్పోజరు లలో ఏదైతే ఎక్కువవో దానిమీద, ఆధారపడి ఉంటుంది. ప్రాధాన్యత రంగాలకు ఋణాలకు సంబంధించి, అడ్జస్టెడ్ నెట్ బ్యాంక్ క్రెడిట్ (ANBC) అనేది - దేశపరంగా బ్యాంకు యొక్క ఋణాల బకాయిల (భారతీయ రిజర్వ్ బ్యాంక్ చట్టం, 1934, సెక్షన్ 42 (2) క్రింద ఫామ్ 'A' లోని ఐటమ్ నం.VI నందు నిర్దేశింపబడిన విధంగా) నుంచి RBI మరియు ఇతర అనుమతింపబడిన ఆర్థిక సంస్థలతో రీడిస్కౌంట్ చేసుకున్న బిల్లులను మినహాయించి; హెల్డ్-టు-మేచూరిటి క్యాటగరి క్రింద ఆమోదించిన నాన్ –SLR బాండ్లు / డిబెంచర్లు మరియు ప్రాధాన్యత రంగాలకు ఋణాలలో భాగంగా అర్హత గల ఇతర పెట్టుబడులను (రుణస్వామ్యాదనం అంటే సెక్యూరటైజ్ అయిన ఆస్తులలో పెట్టుబడులు ) కలుపగా వచ్చేటువంటిది. అంతేగాక, RIDF క్రింద ఉంచిన డిపాజిట్ల బకాయిలు మరియు ప్రాధాన్యతా రంగాలకు ఋణాల లక్ష్యం / ఉపలక్ష్యం చేరుకోనందులకు గాను NABARD, NHB & SIDBI ల వద్ద ఉంచిన ఇతర ద్రవ్యం ANBC నందు భాగమై ఉంటాయి. రిజర్వ్ బ్యాంకు సర్క్యులర్ DBOD.No.Ret.BC.36/12.01.001/2013-14 తేదీ ఆగస్టు 14, 2013 రెడ్ విత్ DBOD.No.Ret.BC.93/12.01.001/2013-14 తేదీ జనవరి 31, 2014 మరియు ఫిబ్రవరి 6, 2014 న జారీచేసిన DBOD మెయిల్ బాక్స్ వివరణ ప్రకారం CRR / SLR అగత్యం నుంచి మినహాయింపుకు అర్హత పొందినటువంటి , FCNR (B)/NRE డిపాజిట్ల వృద్ధి మీద ఇవ్వబడ్డ అడ్వాన్సు లు వాటి తిరిగిచెల్లింపు వరకు ప్రాధాన్యతా రంగాల ఋణాల లక్ష్యం గణింపు నందు ANBC నుంచి మినహాయింప బడతాయి. అంతేగాక, రిజర్వ్ బ్యాంకు సర్క్యులర్ DBOD.BP.BC.No.25/08.12.014/2014-15 తేదీ జులై 15, 2014 ప్రకారం మినహాయింపు కోసమై మౌలికవసతి మరియు గృహనిర్మాణం అందుబాటు (హౌసింగ్)కై జారీ చేయబడిన అర్హమైన బాండ్ల మొత్తం కూడా ప్రాధాన్యతా రంగాల ఋణాల లక్ష్యం గణింపు నందు ANBC నుంచి మినహాయింప బడతాయి. బ్యాంకులు, క్రెడిట్ ఈక్విపేలేంట్ అమౌంట్ ఆఫ్ ఆఫ్-బ్యాలెన్స్ షీట్ ఎక్స్పోజరు మదింపు గురించి బ్యాంకింగ్

రెగ్యులేషన్ విభాగం (డిపార్ట్మెంట్ అఫ్ బ్యాంకింగ్ రెగ్యులేషన్) వారిచే జారీ చేయబడిన 'ఎక్స్పోజరు నార్మ్స్' పై మాస్టర్ సర్క్యులర్ ద్వారా మార్గనిర్దేశనంను పొందబడాలి.

**<u>అడ్జస్టెడ్ నెట్ బ్యాంక్ క్రెడిట్ (ANBC)ను లెక్కించడం</u>**

| | |
|---|---|
| భారతదేశం లో బ్యాంకు యొక్క ఋణాలు (భారతీయ రిజర్వ్ బ్యాంక్ చట్టం, 1934, సెక్షన్ 42 (2) క్రింద ఫామ్ 'A' లోని ఐటమ్ నం.VI నందు నిర్దేశింపబడిన విధంగా) | I |
| ఆర్బీఐ (RBI) మరియు ఇతర అనుమతింపబడిన ఆర్థిక సంస్థలతో రీడిస్కౌంట్ చేసుకున్న బిల్లులు | II |
| బ్యాంకు యొక్క నికర ఋణాలు (NBC)* | III (I-II) |
| హెల్డ్-టు-మెచూరిటి క్యాటగరి క్రింద ఆమోదించిన నాన్–SLR బాండ్లు / డిబెంచర్లు + ప్రాధాన్యత రంగాలకు ఋణాలలో భాగంగా అర్హత గల ఇతర పెట్టుబడులు + RIDF క్రింద ఉంచిన డిపాజిట్ల బకాయిలు మరియు ప్రాధాన్యతా రంగాలకు ఋణాల లక్ష్యం / ఉపలక్ష్యం తగ్గుదలకు గాను NABARD, NHB & SIDBI ల వద్ద ఉంచిన ఇతర ద్రవ్యం + PSLCs బకాయిలు | IV |
| రిజర్వ్ బ్యాంకు సర్క్యులర్ DBOD.BP.BC.No.25/08.12.014/2014-15 తేదీ జులై 15, 2014 ప్రకారం మినహాయింపు కోసమై మౌలికవసతి మరియు గృహనిర్మాణం అందుబాటు (హౌసింగ్)కై జారీ చేయబడిన అర్హమైన బాండ్ల మొత్తం | V |
| CRR / SLR అగత్యం నుంచి మినహాయింపుకు అర్హత పొందినటువంటి FCNR (B)/NRE డిపాజిట్ల వృద్ధి మీద భారతదేశంలో ఇవ్వబడ్డ అడ్వాన్సు లు | VI |
| అడ్జస్టెడ్ నెట్ బ్యాంక్ క్రెడిట్ (ANBC) | III+IV-V-VI |

* ప్రాధాన్యత రంగం లెక్కించడం ప్రయోజనార్ధం నకు మాత్రమే. NBC నుండి కేటాయింపులు (ప్రొవిజన్స్), ప్రాప్తమైన వడ్డీ (అక్రూడ్ ఇంటరెస్ట్), లాంటి మొత్తాలను బ్యాంకులు తీసివేయ/తగ్గించ రాదు.

*పై విధంలో బ్యాంకు ఋణాలను నివేదిస్తున్నప్పుడు, కొన్ని బ్యాంకులు కార్పొరేట్/ హెడ్-ఆఫీస్ లెవల్లో ప్రుడేన్షియల్ రైట్-ఆఫ్ ను తీసివేయడం గమనించ బడింది..*

*అటువంటి సందర్భాలలో, ప్రాధాన్యతా రంగాలకు మరియు ఇతర ఉప-రంగాలకు చెందిన బ్యాంకు ఋణాలను రైట్-ఆఫ్ చేస్తే, వాటిని తత్సంబంధిత (క్యాటగరీ-వైజ్) ప్రాధాన్యతా రంగం మరియు ఉప-లక్ష్యాల కార్యసిద్ధి (అచీవ్మెంట్) నుంచి కూడా తప్పకుండా తీసివేయబడేటట్లు నిర్ధారించాలి.*

*అన్ని రకాల ఋణాలు (లోన్లు), పెట్టుబడులు లేక ప్రాధాన్యతా రంగం ఋణ లక్ష్యం / ఉప లక్ష్యం కార్యసిద్ధి (అచీవ్మెంట్)లో వర్గీకరణ కు అర్హమైన ఏ ఇతర అంశం అయినా అడ్జస్టెడ్ నెట్ బ్యాంక్ క్రెడిట్ (ANBC) లో భాగంగానే తప్పకుండా పరిగణించాలి.*

## III. ప్రాధాన్యతా రంగం క్రింద అర్హమైన వర్గీకరణల గురించి వివరణ

### 1. వ్యవసాయరంగం.

ప్రత్యక్ష మరియు పరోక్ష వ్యవసాయం మధ్య ప్రస్తుతం ఉన్న వ్యత్యాసము తొలగించబడినది. దానికిబదులుగా, వ్యవసాయ రంగానికి సంబంధించి కొన్నింటిని సంఘటించి పునఃనిర్వచించారు. అవేమిటంటే (i) సాగుబడి ఋణాలు ( రైతాంగానికి స్వల్పకాల పంట మరియు మధ్యకాల / దీర్ఘకాల ఋణాలను కలుపుకొని) (ii) వ్యవసాయ రంగంలో మౌళిక వసతుల కల్పన మరియు (iii) ఆనుషంగిక/అనుబంధ కార్యకలాపాలు. ఈ మూడు వర్గాల (క్యాటగరీల) క్రింద అర్హమైన కార్యకలాపాల జాబితా ఈ దిగువన సూచించబడింది:-

| | |
|---|---|
| 1.1 సాగుబడి ఋణాలు | A. వ్యక్తిగత రైతులకు ఋణాలు { స్వయం సహాయక బృందాలు (యస్.హెచ్.జిలు) లేక వ్యక్తిగత రైతుల ఉమ్మడి బాధ్యత బృందాలు (జె.యల్.జిలు) అంటే వ్యక్తిగత రైతుల బృందాలు కలుపుకొని, షరతుపై |

| | |
|---|---|
| | బ్యాంకులు ఈ ఋణాలకు చెందిన డాటా ను చిన్నవిగా వేరు చేసి నిర్వహించగలిగి ఉంటేనే} నేరుగా వ్యవసాయం మరియు ఆనుషంగిక/అనుబంధ కార్యకలాపాల కోసం (పాడి పరిశ్రమ, చేపల పెంపకం, పందుల పెంపకం, కోళ్ళ పరిశ్రమ, తేనెటీగల పెంపకం మరియు పట్టుపురుగుల పెంపకం. వీటిల్లో చేరబడేవి:<br>(i) రైతులకు పంట ఋణాలు – సాంప్రదాయిక మరియు సాంప్రదాయేతరమైన తోటల పెంపకం & ఉద్యానవనాల పెంపకం మరియు అనుబంధ కార్యకలాపాల కోసం ఋణాలు కూడా చేరిఉంటాయి.<br>(ii) రైతులకు వ్యవసాయానికి మరియు అనుబంధ కార్యకలాపాల కోసం (ఉదాహరణకు వ్యవసాయ పనిముట్లు మరియు మెషినరి కొనటానికి; నీటిపారుదల మరియు సాగుబడి కోసం చేపట్టిన అభివృద్ధి కార్యకలాపాలకోసం మరియు అనుబంధ కార్యకలాపాల అభివృద్ధి కోసం) మధ్యకాలిక మరియు దీర్ఘకాలిక ఋణాలు.<br>(iii) రైతులకు పంట నూర్పిడికి ముందు మరియు పంట నూర్పిడి తరువాతి కార్యకలాపాల కోసం ఋణాలు, అనగా మందులు చల్లడం, కలుపు తీయడం, నూర్పిడి, సరిపడునట్లు కూర్చడం, గ్రేడింగ్ మరియు స్వంత వ్యవసాయ ఉత్పత్తులను రవాణా చేయడం కోసం<br>(iv) రైతులకు ₹ 50 లక్షల వరకు వ్యయసాయ ఉత్పత్తులను (గిడ్డంగి రిసీట్లు కలుపుకొని) తనఖా /కుదువబెట్టడం(హైపోతికేషణ్) మీద 12 నెలలకు మించకుండా ఋణాలు.<br>(v) సంస్థాగతం కాని రుణదాతలకు బాకీపడ్డ వ్యథపొందిన (డిస్ట్రెస్డ్) రైతులకు ఋణాలు<br>(vi) చిన్న మరియు సన్నకారు రైతులకు వ్యవసాయం కొరకు పొలం కొనడానికి ఋణాలు.<br>(vii) కార్పొరేట్ రైతులు, రైతుల యొక్కఉత్పత్తి సంస్థలు / వ్యక్తిగత |

| | |
|---|---|
| | రైతుల కంపెనీలు, భాగస్వామ్య సంస్థలు, రైతు సహకార సంఘాల వారికి సమష్టిగ ₹ 2 కోట్లు పరిమితి వరకు, నేరుగా వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాలలో నిమగ్నమై ఉన్నటువంటి వారు అనగా పాడి పరిశ్రమ, చేపల పెంపకం, పందుల పెంపకం, కోళ్ళ పరిశ్రమ, తేనెటీగల పెంపకం మరియు పట్టుపురుగుల పెంపకం,<br>వీటిల్లో చేరబడేవి:<br>(i) రైతులకు పంట ఋణాలు – సాంప్రదాయిక మరియు సాంప్రదాయేతరమైన తోటల పెంపకం & ఉద్యానవనాల పెంపకం మరియు అనుబంధ కార్యకలాపాల కోసం ఋణాలు.<br>(ii) రైతులకు వ్యవసాయానికి మరియు అనుబంధ కార్యకలాపాల కోసం (ఉదాహరణకు వ్యవసాయ పనిముట్లు మరియు మెషినరి కొనటానికి; నీటిపారుదల మరియు సాగుబడి కోసం చేపట్టిన అభివృద్ధి కార్యకలాపాలకోసం మరియు అనుబంధ కార్యకలాపాల అభివృద్ధి కోసం) మధ్యకాలిక మరియు దీర్ఘకాలిక ఋణాలు.<br>(iii) రైతులకు పంట నూర్పిడికి ముందు మరియు పంట నూర్పిడి తరువాతి కార్యకలాపాల కోసం ఋణాలు, అనగా మందులు చల్లడం, కలుపు తీయడం, నూర్పిడి, సరిపడునట్లు కూర్చడం, గ్రేడింగ్ మరియు స్వంత వ్యవసాయ ఉత్పత్తులను రవాణా చేయడం కోసం<br>(iv) రైతులకు ₹ 50 లక్షల వరకు వ్యయసాయ ఉత్పత్తులను (గిడ్డంగి రిసీట్లు కలుపుకొని) తనఖా /కుదువబెట్టడం(హైపోతికేషణ్) మీద 12 నెలలుకు మించకుండా ఋణాలు. |
| 1.2 | i) ఉత్పత్తి ప్రాంతాల్లో స్టోరేజి సదుపాయాలు నిర్మాణం, నడుపుటకు |

| | |
|---|---|
| వ్యవసాయ రంగంలో మౌళిక వసతుల కల్పన | ఋణాలు { గిడ్డంగులు, మార్కెట్ యార్డులు, గోదాములు (గోడౌన్లు) మరియు సైలోస్ (ధాన్యాన్ని / పసుగ్రాసాన్ని భద్రపరచుటకు గాలిచొరబడని గది లేక చాంబరు} / వ్యవసాయ ఉత్పత్తులు / ఉత్పాదనలు నిలువ చేయడానికి డిజైన్ చేయబడిన కోల్డ్ స్టోరేజి యూనిట్లు / కోల్డ్ స్టోరేజి శ్రేణులు (చైన్స్), వాటి లొకేషన్ తో సంబంధం లేకుండా.<br>ii) భూసార పరిరక్షణ మరియు నీటిపరీవాహక ప్రాంత అభివృద్ధి<br>iii) ప్లాంట్ టిష్యూ కల్చర్ మరియు వృక్ష-జీవసాంకేతిక విజ్ఞానం, విత్తన ఉత్పత్తి, బయో-క్రిమిసంహారక మందుల ఉత్పత్తి, బయో-ఎరువులు మరియు వానపాముల ఎరువు (వెర్మి కంపోస్టింగ్).<br>పైన పేర్కొన్నకార్యకలాపాలకు ఋణాల కోసం, ఋణగ్రహీత ఒక్కోంటికి బ్యాంకింగ్ సిస్టం నుండి సమిష్టిగా ₹ 100 కోట్ల వరకు మంజూరు పరిమితి వర్తిస్తుంది. |
| 1.3 అనుబంధ కార్యకలాపాలు | (i) రైతు సహకార సంఘాలకు వారి సభ్యుల ఉత్పత్తుల పరిష్కారం కొరకు ₹ 5 కోట్ల వరకు ఋణాలు<br>(ii) వ్యవసాయ వైద్యశాలలు మరియు వ్యవసాయ పరిశ్రమ కేంద్రములు నెలకొల్పడానికి ఋణాలు<br>(iii) ఆహార మరియు వ్యవసాయ-శుద్ధి యూనిట్ లకు ఋణగ్రహీత ఒక్కోంటికి బ్యాంకింగ్ సిస్టం నుండి సమిష్టిగా ₹ 100 కోట్ల వరకు మంజూరు పరిమితి వర్తిస్తుంది<br>(iv) ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాలు (PACS), రైతు సేవా సంఘాలు (FSS) మరియు పెద్దసైజు ఆదివాసీ మల్టీపర్పస్ సొసైటీలు (LAMPS) – వారి వ్యవసాయ ఆన్-లెండింగ్ కోసం బ్యాంకు ఋణాలు<br>(v) మైక్రో ఫైనాన్స్ సంస్థలకు (MFI) బ్యాంకు ఋణాల మంజూరు - MFI వారు వ్యవసాయ రంగానికి, ఈ సర్క్యులర్ లోని IX వ పేరాలో |

| | |
|---|---|
| | సూచించిన షరతులకు లోబడి, ఆన్-లెండింగ్ కోసం<br>(vi) RIDF క్రింద ఉంచిన డిపాజిట్ల బకాయిలు మరియు ప్రాధాన్యతా రంగాలకు ఋణాల లక్ష్యం తగ్గుదలకు గాను NABARD వద్ద ఉంచిన ఇతర అర్హమైన ద్రవ్యం |

7 శాతం / 8 శాతం లక్ష్యం గణన కోసం, చిన్న మరియు సన్నకారు రైతులు, దిగువ వారితో కూడి ఉంటారు:

- ఒక (1) హెక్టారు వరకు భూమిపై యాజమాన్యం కల రైతులను సన్నకారు రైతులుగా పరిగణిస్తారు.
- ఒక (1) హెక్టారుకు మించి రెండు (2) హెక్టార్ల వరకు భూమిపై యాజమాన్యం కల రైతులను చిన్న కారు రైతులుగా పరిగణిస్తారు.
- భూమిలేని వ్యవసాయ కూలీలు, కమతందారు రైతులు, కౌలు రైతులు మరియు షేర్-క్రాపర్లు
- స్వయం సహాయక బృందాలు (యస్.హెచ్.జిలు) లేక వ్యక్తిగత రైతుల ఉమ్మడి బాధ్యత బృందాలకు (జె.యల్.జిలు) ఋణాలు, అంటే వ్యక్తిగత చిన్న మరియు సన్నకారు రైతుల గ్రూపులు నేరుగా వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాలు నిర్వహిస్తున్నవారు, షరతుపై బ్యాంకులు ఈ ఋణాలకు చెందిన డాటా ను చిన్నవిగా వేరు చేసి నిర్వహించగలిగి ఉంటేనే.
- వ్యక్తిగత రైతుల యొక్క ఉత్పత్తి కంపెనీలు మరియు సహకార సేద్య రైతులు నేరుగా వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాలు నిర్వహిస్తున్నవారు – అంటే సభ్యత్వం దృష్ట్యా చిన్న మరియు సన్నకారు రైతుల సభ్యత్వం వీటిల్లో 75 శాతానికి తగ్గకుండా మరియు భూ యాజమాన్యం వాటా దృష్ట్యా వీటిల్లో వీరి మొత్తం భూ యాజమాన్యం 75 శాతానికి తగ్గకుండా ఉండాలి.

## 2. సూక్ష్మ, చిన్న మరియు మధ్యస్థ సంస్థలు (MSMEs)

సూక్ష్మ, చిన్న మరియు మధ్యస్థ సంస్థల మంత్రిత్వశాఖ వారిచే S.O.1642(E) తేదీ సెప్టెంబర్ 9, 2006 న నోటిఫై చేయబడిన విధంగా, తయారీ సంస్థల / సేవా సంస్థల యొక్క ప్లాంట్ మరియు మెషినరీ/పరికరాలలో పెట్టుబడుల పరిమితులు  ఈ దిగువన ఇవ్వబడ్డాయి:

| | |
|---|---|
| **తయారీ రంగం** | |
| సంస్థలు | ప్లాంట్ మరియు మెషినరీ లలో పెట్టుబడి |
| సూక్ష్మ సంస్థలు | 25 లక్షల రూపాయలకు మించరాదు |
| చిన్న సంస్థలు | 25 లక్షల రూపాయలకు పైబడి కాని ఐదు కోట్ల రూపాయలకు మించరాదు |
| మధ్యస్థ సంస్థలు | ఐదు కోట్ల రూపాయలకు పైబడి కాని పది కోట్ల రూపాయలకు మించరాదు |
| **సేవా రంగం** | |
| **సంస్థలు** | **పరికరాలలో పెట్టుబడి** |
| సూక్ష్మ సంస్థలు | 10 లక్షల రూపాయలకు మించరాదు |
| చిన్న సంస్థలు | **10 లక్షల రూపాయలకు పైబడి కాని రెండు కోట్ల రూపాయలకు మించరాదు** |
| మధ్యస్థ సంస్థలు | **రెండు కోట్ల రూపాయలకు పైబడి కాని ఐదు కోట్ల రూపాయలకు మించరాదు** |

తయారీ రంగం మరియు సేవా రంగం లోని సూక్ష్మ, చిన్న మరియు మధ్యస్థ సంస్థలకు చెందిన బ్యాంకు ఋణాలు క్రింది నిబంధనల ప్రకారం ప్రాధాన్యతా రంగం క్రింద వర్గీకరించడానికి అర్హమౌతాయి:

**2.2 తయారీ (మాన్యుఫ్యాక్చురింగ్) సంస్థలు**

ఇండస్ట్రీస్ (డెవలప్మెంట్ మరియు రేగ్యులేషణ్) చట్టం, 1951 లోని ఫస్ట్ షెడ్యూల్ లోప్రకటించినట్లు లేదా ఎప్పటికప్పుడు ప్రభుత్వం వారిచే ప్రకటించినట్లు, ఏ పరిశ్రమకైనా వస్తువుల ఉత్పత్తి లేదా తయారీని నిర్వహిస్తున్నటువంటి సూక్ష్మ, చిన్న మరియు మధ్యస్థ సంస్థలు. ప్లాంట్ మరియు మెషినరీ లలో పెట్టుబడుల పరంగా తయారీ (మాన్యుఫ్యాక్చురింగ్) సంస్థలు నిర్వచించబడినాయి.

**2.3 సేవారంగ సంస్థలు**

MSMED చట్టం, 2006 క్రింద పరికరాలలో పెట్టుబడి పరంగా నిర్వచించబడిన విధంగా, సేవలు సమకూర్చుతున్న లేదా అందించడంలో నిమగ్నమైన సూక్ష్మ (మైక్రో) మరియు చిన్న సంస్థలు యూనిట్ ఒక్కొంటికి ₹ 5 కోట్ల వరకు మరియు మధ్యస్థ సంస్థలు యూనిట్ ఒక్కొంటికి ₹ 10 కోట్ల వరకు బ్యాంకు ఋణాలు.

**2.4 ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల రంగం (KVI)**

KVI రంగం లోని యూనిట్ల కు చెందిన అన్ని బ్యాంకు ఋణాలు, ప్రాధాన్యతా రంగం క్రింద సూక్ష్మ (మైక్రో) సంస్థలకు సూచించిన ఉప-లక్ష్యం 7 శాతం / 7.5 శాతం వర్గీకరణ కు అర్హమైనవి.

2.5 **MSMEs కు ఇతర ఫైనాన్స్**

(i) చేతివృత్తులవారు, గ్రామీణ మరియు కుటీర పరిశ్రమల వారికి ఉత్పాదకంలను సరఫరా చేయడం మరియు వారి ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడం లోను ఉన్న వికేంద్రీకృత రంగం నకు సహాయం చేయడంలో నిమగ్నమై ఉన్న ఎంటిటీ లకు ఋణాలు.

(ii) వికేంద్రీకృత రంగం లోని ప్రొడ్యుసర్ల కోపరేటివ్స్ కు ఋణాలు అనగా చేతివృత్తులవారు, గ్రామీణ మరియు కుటీర పరిశ్రమల వారికి.

(iii) ఈ సర్క్యులర్ లోని IX వ పేరాలో సూచించిన షరతుల ప్రకారం MSME రంగానికి అప్పులనుఅందించు (ఆన్-లెండింగ్) MFI లకు మంజూరయిన బ్యాంకు ఋణాలు

(iv) జనరల్ క్రెడిట్ కార్డుల (వ్యక్తిగత వ్యవసాయేతర నిర్వహకావసరాలను తీర్చడానికి ఉనికిలో ఉన్న ఆర్టిజాన్ క్రెడిట్ కార్డులు, లఘు ఉద్యామి కార్డులు, స్వరోజ్ గార్ క్రెడిట్ కార్డులు, వీవర్ కార్డులు, మొదలగునవి ) క్రింద ఉన్న ఋణ బకాయిలు.

(v) ప్రాధాన్యతా రంగం తరుగదల అకౌంట్ కొరకు SIDBIలో ఉంచబడ్డ డిపాజిట్ బకాయిలు.

2.6 MSMED చట్టం, 2006 పరంగా సూక్ష్మ (మైక్రో) సంస్థల నిర్వచనంలో ఉప-వర్గీకరణ ఏర్పాటు లేకపోవడం మూలాన మరియు సూక్ష్మ (మైక్రో) సంస్థలకు ఋణరూపేణా ఉప-లక్ష్యం స్థిరపరచడం వల్లా, సూక్ష్మ (మైక్రో) సంస్థల నిర్వచనంలో వర్తమాన మార్గదర్శకాల లోని ఉప వర్గీకరణ తొలగించబడినది.

2.7 MSME యూనిట్లు MSME రంగ పరిధి నుంచి ఎదిగినట్లైతే, ప్రాదాన్యతా రంగం స్థితి (స్టేటస్) కొనసాగింపుకై చిన్న మరియు మధ్యస్థ యూనిట్లుగానే ఉండకుండా చూసేన్దులకు గాను ఆ యూనిట్లు మూడు సంవత్సరములవరకు MSME స్టేటస్ ను అనుభవించవచ్చు.

## 3. ఎగుమతి రంగానికి ఋణం (ఎక్స్పోర్ట్ క్రెడిట్)

క్రింది వివరాల ప్రకారం ఒసగిన ఎక్ష్ పోర్ట్ క్రెడిట్ ప్రాధాన్యతా రంగం క్రింద వర్గీకరించబడుతుంది:

| దేశీయ బ్యాంకులు | 20 మరియు ఆపైన బ్రాంచ్ లు ఉన్న విదేశీ బ్యాంకులు | 20 కన్నాతక్కువ బ్రాంచ్ లు ఉన్న విదేశీ బ్యాంకులు |
|---|---|---|
| ఎగుమతి రంగం లో గత సంవత్సరం సంబందిత పర్తింపు తేదీ పైబడిఉన్న ఋణాల వృద్ధి, వారి అడ్జస్టెడ్ నెట్ బ్యాంక్ క్రెడిట్ (ANBC) లేదా క్రెడిట్ ఈక్విపేలేంట్ అమౌంట్ | ఎగుమతి రంగం లో గత సంవత్సరం సంబందిత పర్తింపు తేదీ పైబడిఉన్న ఋణాల వృద్ధి, వారి అడ్జస్టెడ్ నెట్ బ్యాంక్ క్రెడిట్ (ANBC) లేదా క్రెడిట్ ఈక్విపేలేంట్ అమౌంట్ ఆఫ్ ఆఫ్- | అడ్జస్టెడ్ నెట్ బ్యాంక్ క్రెడిట్ (ANBC) లేదా క్రెడిట్ ఈక్విపేలేంట్ అమౌంట్ ఆఫ్ ఆఫ్-బ్యాలెన్స్ షీట్ |

| | | |
|---|---|---|
| ఆఫ్ ఆఫ్-బ్యాలెన్స్ షీట్ ఎక్స్పోజరు (CEOBE)లో 2 (రెండు) శాతం వరకు, ఏదైతే ఎక్కువవో దానిని, ఏప్రిల్ 1, 2015 తేదీ నుండి టర్నోవర్ ₹ 100 కోట్ల వరకు కలిగిన యూనిట్లకు రుణగ్రహీత ఒక్కింటికి ₹25 కోట్ల వరకు మంజూరుపరిమితి కి లోబడి. | బ్యాలెన్స్ షీట్ ఎక్స్పోజరు (CEOBE)లో 2 (రెండు) శాతం వరకు, ఏదైతే ఎక్కువవో దానిని, ఏప్రిల్ 1, 2017 తేదీ నుండి. ఇరపై మరియు ఆపైన బ్రాంచ్ లు ఉన్న విదేశీ బ్యాంకులు, అనుమతి పొందిన వారి ప్లాను ప్రకారం, కొంత శాతం ఎగుమతి ఋణాల పరిమితి ను, మార్చి 2016 వరకు ప్రాధాన్యతా రంగంగా ఎంచడానికి అనుమతించబడతాయి. | ఎక్స్పోజరు(CEOBE) లో 32 (ముప్పై రెండు) శాతం, ఏదైతే ఎక్కువవో దాని వరకు, ఎగుమతి ఋణాలు అనుమతించ బడతాయి. |

డిపార్టుమెంటు అఫ్ బ్యాంకింగ్ రెగ్యులేషణ్ వారిచే జారీ చేయబడిన మాస్టర్ సర్క్యులర్ - 'రుపీ / విదేశీ కరెన్సీ ఎగుమతి ఋణం మరియు ఎగుమతిదార్లకు కస్టమర్ సర్వీస్' – లో నిర్వచించినట్లు, ప్రీ-షిప్మెంట్ మరియు పోస్ట్-షిప్మెంట్ ఎగుమతి ఋణాలు (ఆఫ్-బ్యాలెన్స్ షీట్ అంశములు వినాయించి) ఎగుమతి రుణంలో కూడి ఉంటాయి.

**4. విద్యా రంగం**

వ్యక్తులకు విద్యా ప్రయోజనాల కోసం వృతి విద్యా కోర్సులతో కలుపుకొని, రుణాలు ₹ 10 లక్షల వరకు, మంజూరైన ఋణం తో నిమిత్తం లేకుండా, ప్రాధాన్యతా రంగం నకు అర్హమైనదవిగా పరిగణించబడతాయి.

**5. గృహనిర్మాణం (హౌసింగ్)**

(i) కుటుంబంబొక్కోదానికి నివాస గృహం కొనటానికి/నిర్మాణంనకు, మొత్తం ఖర్చు మెట్రోపాలిటన్ (పది లక్షలు మరియు అంతకు పైబడి జనాభా ఉన్న) కేంద్రాలలో అయితే ₹ 35 లక్షలకు దాటకుండా మరియు ఇతర కేంద్రాలలో అయితే ₹ 25 లక్షలకు దాటకుండా ఉన్నట్లయితే, వ్యక్తులకు మెట్రోపాలిటన్ కేంద్రాలలో రుణాలు ₹ 28 లక్షల వరకు మరియు

ఇతర కేంద్రాలలో రుణాలు ₹ 20 లక్షల వరకు. బ్యాంకు ఉద్యోగులకు హౌసింగ్ లోన్లను వీటినుంచి మినహాయించాలి. దీర్ఘకాలిక బాండ్ల మద్దతుగల హౌసింగ్ ఋణాలను ANBC నుంచి మినహాయించడంవల్ల, బ్యాంకులు వ్యక్తులకు చెందిన - మెట్రోపాలిటన్ కేంద్రాలలో ₹ 28 లక్షల వరకు మరియు ఇతర కేంద్రాలలో ₹ 20 లక్షల వరకు - ఇటువంటి హౌసింగ్ ఋణాలను ప్రాధాన్యతా రంగం క్రింద అయినా చేర్చవచ్చు లేదా ANBC నుంచి మినహాయింపు ప్రయోజనమైనా పొందవచ్చు, అంతేగాని రెండు ప్రయోజనాలు కాదు.

(ii) కుటుంబ నివాసగృహ మరమ్మత్తులకై ఋణాలు మెట్రోపాలిటన్ కేంద్రాలలో ₹ 5 లక్షల వరకు మరియు ఇతర కేంద్రాలలో ₹ 2 లక్షల వరకు.

(iii) నివాసగృహ నిర్మాణానికి లేదా మురికివాడలు తరలింపుకు మరియు పునరావాసం తోడ్పాటు చేపట్టిన ప్రభుత్వ ఏజెన్సీ లకు, నివాసగృహ యూనిట్ ఒక్కింటికి ₹ 10 లక్షల గరిష్ట పరిమితికి లోబడి, బ్యాంకు ఋణాలు

(iv) ప్రత్యేకంగా ఆర్ధికంగా వెనుకవడిన వర్గాలకు మరియు అల్పాదాయ వర్గాలకు గృహనిర్మాణం చేపట్టిన హౌసింగ్ ప్రాజెక్టులకు, మొత్తం ఖర్చు నివాసగృహ యూనిట్ ఒక్కింటికి ₹ 10 లక్షలకు మించకుండా, మంజూరైన బ్యాంకు ఋణాలు. ఆర్ధికంగా వెనుకవడిన వర్గాలు మరియు అల్పాదాయ వర్గాలను గుర్తించుటకు, లొకేషన్ తో నిమిత్తం లేకుండా సంవత్సరానికి కుటుంబ ఆదాయ పరిమితి ₹ 2 లక్షలుగా నిర్దేశింపబడినది.

(v) రీఫైనాన్స్ కోసం NHB చే ఆమోదించబడిన హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీల (HFCలు) కు ఆన్-లెండింగ్ కోసం బ్యాంకు ఋణాలు. ఆన్-లెండింగ్ లో వ్యక్తిగత నివాసగృహ యూనిట్ కొనుగోలు/ నిర్మాణానికి/పునర్నిర్మాణానికి లేదా మురికివాడలు తరలింపు మరియు పునరావాసం కొరకు , రుణగ్రహీత ఒక్కింటికి ₹ 10 లక్షల మొత్తం రుణ పరిమితికి లోబడి.

బ్యాంకు తనయొక్క మొత్తం ప్రాధాన్యతా రంగ ఋణాలలో ఐదు శాతం మేరకు, HFC లకు ప్రాధాన్యతా రంగ రుణాల కింద పరిమిత అర్హత కొనసాగుతుంది. బ్యాంకు ఋణాల గడువు (మేచూరిటి) HFCల చే ఇవ్వబడ్డ ఋణాల సరాసరి గడువు (యావరేజ్

మేచూరిటి) తో పరిసమాప్తి (కో-టర్మినస్) కావాలి. ఇందుకోసం బ్యాంకులు ఆయా మూలవాటాల ఋణగ్రహీతలవారీ ఆవశ్యక వివరాలాను నిర్వహించాలి.

(vi) ప్రాధాన్యతా రంగం తరుగదల అకౌంట్ కొరకు NHBలో ఉంచబడ్డ డిపాజిట్ బకాయిలు.

**6. సాంఘిక (సోషల్) మౌళిక సదుపాయాల కల్పనకు**

సాంఘిక (సోషల్) మౌళిక సదుపాయాల కల్పనకు అనగా టయర్ II నుండి టయర్ VI కేంద్రాల లో పాటశాలలు, ఆరోగ్య రక్షణ సౌకర్యాలు, తాగునీటి వసతులు మరియు పారిశుద్ధ్య వసతుల కల్పనకు రుణగ్రహీత ఒక్కంటికి ₹ 5 కోట్ల వరకు రుణ పరిమితితో బ్యాంకు ఋణాలు

**7. పునరుద్ధరణీయ శక్తి (రెన్యూవబుల్ ఎనర్జీ)**

సోలార్ పవర్ జనరేటర్లు, జీవద్రవ్యం (బయోమాస్) పవర్ జనరేటర్లు , గాలి మరలు (విండ్ మిల్స్), మైక్రో హైడల్ ప్లాంట్లు మరియు సాంప్రదాయేతర ఎనర్జీ తో ప్రజా ప్రయోజనాలకోసం అనగా వీధి దీపాల వ్యవస్థ మరియు మారుమూల గ్రామాల విద్యుద్దీకరణ వంటి ప్రయోజనాల కోసం రుణగ్రహీత ఒక్కంటికి ₹ 15 కోట్ల వరకు రుణ పరిమితితో బ్యాంకు ఋణాలు. వ్యకిగత కుటుంబాలకు రుణగ్రహీత ఒక్కంటికి ₹ 10 లక్షల వరకు ఋణ పరిమితి.

**8. ఇతరములు (అదర్స్)**

8.1 వ్యకిగత రుణగ్రహీత కుటుంబ సంవత్సర ఆదాయం గ్రామాలలో అయితే ₹ 1,00,000/- కు మించకుండా మరియు గ్రామీణ ప్రాంతాలు కాకపోతే ₹ 1,60,000/- కు మించకుండా ఉంటే, రుణగ్రహీత ఒక్కంటికి ₹ 50,000 కు మించకుండా బ్యాంకు ఋణాలు, నేరుగా వ్యక్తులకు మరియు వారి SHG/JLG లకు.

8.2 సంస్థాగతం కాని రుణదాతల బాకీ ముందుగా తీర్చడానికి వ్యథపొందిన (డిస్ట్రెస్డ్) రైతులకు {అంతకుముందు ఐటమ్ III (1.1) A (v) క్రింద పేర్కొన్న రైతులు గాకుండా} రుణగ్రహీత ఒక్కంటికి ₹ 1,00,000 కు మించకుండా బ్యాంకు ఋణాలు.

8.3 వ్యకిగత రుణగ్రహీత కుటుంబ సంవత్సర ఆదాయం గ్రామాలలో అయితే ₹ 1,00,000/- కు మించకుండా మరియు గ్రామీణ ప్రాంతాలు కాకపోతే ₹ 1,60,000/- కు మించకుండా ఉన్నప్పుడు, బ్యాంకులు ప్రధానమంత్రి జన్-ధన్ యోజన ఖాతాలకు ఇచ్చిన ఓవర్ డ్రాఫ్టులు ₹ 5,000/- వరకు.

8.4 ఆయా సంస్థల లబ్దిదారులకు ఉత్పాదకములను కొని మరియు సరఫరా చేయడం మరియు/లేదా వారి ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడం వంటి నిర్దిష్ట ప్రయోజనం కోసం షెడ్యూల్డు కులాల / షెడ్యూల్డు ట్రైబుల ప్రభుత్వ ప్రాయోజిత సంస్థలకు మంజూరు చేసిన ఋణాలు

**IV. బలహీన వర్గాలు (వీకర్ సెక్షన్లు)**

దిగువ పేర్కొన్న రుణగ్రహీతల ప్రాధాన్యతా రంగ రుణాలను బలహీన వర్గాలకు చెందినవి గా పరిగణించబడతాయి:-

| నం. | వర్గం (కేటగరీ) |
|---|---|
| 1. | చిన్నా మరియు సన్నకారు రైతులు |
| 2. | చేతివృత్తులవారు, గ్రామీణ మరియు కుటీర పరిశ్రమలవారు, వ్యక్తిగత ఋణ పరిమితి ₹ 1 లక్షకు మించరాదు |
| 3. | ప్రభుత్వ ప్రాయోజిత పథకాల లబ్దిదారులు, జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ (NRLM), జాతీయ పట్టణ జీవనోపాధి మిషన్ (NULM). పారిశుధ్య పనివారు (స్కావెంజర్స్) పునరావాస మరియు స్వయం ఉపాధి పథకం (SRMS) |
| 4. | షెడ్యూల్డు కులాలు / షెడ్యూల్డు ట్రైబులు |
| 5. | డి.ఆర్.ఐ (DRI- Differential Rate of Interest) లబ్దిదారులు |
| 6. | స్వయం సహాయక బృందాలు |
| 7. | సంస్థాగతం కాని రుణదాతలకు బాకీపడిన వ్యథపొందిన (డిస్ట్రెస్డ్) రైతులు |
| 8. | సంస్థాగతం కాని రుణదాతల బాకీ ముందుగా తీర్చడానికి రుణగ్రహీత ఒక్కొంటికి ₹ 1,00,000 కు మించకుండా వ్యథపొందిన (డిస్ట్రెస్డ్) బీదలకు రైతులు గాకుండా, బ్యాంకు ఋణాలు |

| | |
|---|---|
| 9. | వ్యక్తిగత మహిళా లబ్ధిదారులకు రుణగ్రహీత ఒక్కొంటికి ₹ 1,00,000 వరకు |
| 10. | దివ్యాంగులకు |
| 11. | వ్యకిగత రుణగ్రహీత కుటుంబ సంవత్సర ఆదాయం గ్రామాలలో అయితే ₹ 1,00,000/- కు మించకుండా మరియు గ్రామీణ ప్రాంతాలు కాకపోతే ₹ 1,60,000/- కు మించకుండా ఉన్నప్పుడు, ప్రధానమంత్రి జన్-ధన్ యోజన ఖాతాలకు బ్యాంకులు ఇచ్చిన ఓవర్ డ్రాఫ్టులు ₹ 5,000/- వరకు. |
| 12. | ఎప్పటికప్పుడు భారత ప్రభుత్వం వారిచే ప్రకటించబడిన మైనారిటీ కమ్యూనిటీలు |

**V. సెక్యూరిటైస్డ్ అసెట్స్ లో బ్యాంకుల పెట్టుబడులు**

(i) సెక్యూరిటైస్డ్ అసెట్స్ లో బ్యాంకుల పెట్టుబడుల లో ద్యోతకమౌతున్న ప్రాధాన్యతా రంగం లోని అనేక వర్గాలకు ఋణాలు, 'ఇతరములు' క్యాటగరీ తక్క', మూలాధార ఆస్తులపై ఆధారపడి ప్రాధాన్యతా రంగం లోని సంబంధిత వర్గాల క్రింద వర్గీకరణ కు యోగ్యమౌతాయి,

షరతు పైని :

(a) సెక్యూరిటైస్డ్ అసెట్స్ బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థలచే మొదలిడబడి మరియు సెక్యూరిటైజేషణ్ కు ముందు ప్రాధాన్యతా రంగ అడ్వాన్సులుగా వర్గీకరణ కు యోగ్యమైతే మరియు సెక్యూరిటైజేషణ్ కు సంబంధించి భారతీయ రిజర్వ్ బ్యాంకు వారి మార్గదర్శకాలు పాటించితే,

(b) ఒరిజినేటింగ్ ఎంటిటి చే అల్టిమేట్ ఋణగ్రహీత కు ఛార్జ్ చేయబడిన 'అన్ని కలుపుకొని వడ్డీ (అల్ ఇంక్లుసివ్ ఇంటరెస్ట్)', పెట్టుబడి పెడుతున్న బ్యాంకు బేస్ రేటు plus 8 శాతం సంవత్సరానికి మించరాదు.

*MFI లచే మొదలిడబడిన సెక్యూరిటైస్డ్ అసెట్స్ లో పెట్టుబడులు ఈ సర్క్యులర్ లోని పేరా IX క్రింద యున్న మార్గదర్శకాలను అనువర్తిస్తే, మార్జిన్ మరియు వడ్డీ రేట్లలో ప్రత్యేక పరిమితులు (క్యాప్స్) ఉన్నందువల్ల, ఈ ఇంటరెస్ట్ క్యాప్ నుండి మినహాయింపులు బడవచ్చు.*

(ii) NBFC లచే మొదలిడబడిన సెక్యూరిటైజ్డ్ అసెట్స్ లో బ్యాంకుల పెట్టుబడులు, వేటికి మూలాధార ఆస్తులు బంగారం మరియు ఆభరణాల పై ఋణాలు అయినట్లయితే, అవి ప్రాధాన్యతా రంగ స్టేటస్ కు యోగ్యం కానేరవు.

**VI. ఆస్తుల బదిలీ – డైరెక్ట్ అసైన్మెంట్, సంపూర్ణమైన కొనుగోళ్ళు ద్వారా**

(i) అసైన్మెంట్ / సంపూర్ణమైన కొనుగోళ్ళు ద్వారా ఏర్పడిన బ్యాంకుల ఆస్తుల కూర్పు లో ద్యోతకమౌతున్న ప్రాధాన్యతా రంగం లోని అనేక వర్గాలకు ఋణాలు, 'ఇతరములు' క్యాటగరీ తక్క' ప్రాధాన్యతా రంగం లోని సంబంధిత వర్గాల క్రింద వర్గీకరణ కు యోగ్యమౌతాయి,

షరతు పైని :

(a) బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థలచే ఈ ఆస్తులు (అసెట్స్) మొదలిడబడి మరియు కొనబడటానికి ముందు ప్రాధాన్యతా రంగ అడ్వాన్సులుగా వర్గీకరణ కు యోగ్యమైతే మరియు అసైన్మెంట్ / సంపూర్ణమైన కొనుగోళ్ళకు సంబంధించి భారతీయ రిజర్వ్ బ్యాంకు వారి మార్గదర్శకాలు పాటించితే;

(b) ఆ రకంగా కొనబడిన (పర్చేజ్) యోగ్యమైన లోన్ అసెట్స్ తిరిగి చెల్లించడం ద్వారా కాకుండా మరేవిధంగా ఖర్చుపెట్టకూడదు.

(c) ఒరిజినేటింగ్ ఎంటిటి చే అల్టిమేట్ ఋణగ్రహీత కు ఛార్జ్ చేయబడిన 'అన్ని కలుపుకొని వడ్డీ (అల్ ఇంక్లుసివ్ ఇంటరెస్ట్)', పర్చేజింగ్ బ్యాంకు బేస్ రేటు plus 8 శాతం సంవత్సరానికి, మించరాదు.

*MFI ల నుండి అసైన్మెంట్ / సంపూర్ణమైన కొనుగోలు ద్వారా పొందిన అర్హమైన ప్రాధాన్యతా రంగ ఋణాలు. ఈ సర్క్యులర్ లోని పేరా IX క్రింద యున్న మార్గదర్శకాలను అనువర్తిస్తే, మార్జిన్ మరియు వడ్డీ రేట్లలో ప్రత్యేక పరిమితులు (క్యాప్స్) ఉన్నందువల్ల, ఈ ఇంటరెస్ట్ క్యాప్ నుండి మినహాయింపులు బడవచ్చు.*

(ii) బ్యాంకులు ఋణ ఆస్తులను (లోన్ అసెట్స్ ను) ప్రాధాన్యతా రంగ వర్గీకరణకై, ఇతర బ్యాంకులు/ఆర్థిక సంస్థల నుండి సంపూర్ణమైన కొనుగోలు ద్వారా చేబడితే, వారు కడపటి ప్రాధాన్యతా రంగ ఋణ గ్రహీతకు వాస్తవంగా బట్వాడా చేసిన నామినల్ అమౌంట్ ను

రిపోర్ట్ చేయవలె అంతేగాని అమ్మకందారులకు చెల్లించిన ప్రీమియం పొందుపరచిన మొత్తం (అమౌంట్ ) కాదు.

(iii) బ్యాంకులు NBFC లతో పర్చేజస్/ అసైన్మెంట్/పెట్టుబడుల లావాదేవీలు చేబడితే, వేటికి మూలాధార ఆస్తులు బంగారం మరియు ఆభరణాల పై ఋణాలు అయినట్లయితే, అవి ప్రాధాన్యతా రంగ స్టేటస్ కు యోగ్యం కానేరవు.

**<u>VII. ఇంటర్-బ్యాంక్ భాగస్వామ్య పత్రములు (IBPCs)</u>**

రిస్క్ షేరింగ్ బేసిస్ లో బ్యాంకులు కొనుగోలుచేసిన IBPCలు ప్రాధాన్యతా రంగంలో ఆయా రంగాల క్రింద వర్గీకరణ కు యోగ్యమౌతాయి, అయితే ఆ మూలాధారం అసెట్స్ ప్రాధాన్యతా రంగంలో ఆయా రంగాల క్రింద వర్గీకరణ కు యోగ్యమైతే మరియు ఆ బ్యాంకులు IBPC లపై భారతీయ రిజర్వ్ బ్యాంకు వారి మార్గదర్శకాలు పాటించితే.

**<u>VIII. ప్రాధాన్యతా రంగంకు అప్పిచ్చినట్లు ధృవపత్రాలు (PSLCs)</u>**

బ్యాంకులు కొనుగోలుచేసిన ఔట్స్టాండింగ్ PSLCలు (ఈ సందర్భంగా భారతీయ రిజర్వ్ బ్యాంకు వారిచే మార్గదర్శకాలు జారీ చేయబడిన తరువాత) ప్రాధాన్యతా రంగంలో ఆయా రంగాల క్రింద వర్గీకరణ కు యోగ్యమౌతాయి, అయితే ఈ ఆస్తులు (ఆసేట్స్) బ్యాంకులచే మొదలిడబడి ప్రాధాన్యతా రంగ అడ్వాన్సులుగా వర్గీకరణ కు యోగ్యమైతే మరియు ఆ బ్యాంకులు PSLC లపై భారతీయ రిజర్వ్ బ్యాంకు వారి మార్గదర్శకాలు పాటించితే.

**<u>IX. MFI లకు తిరిగి అప్పిచ్చుటకు(ఆన్-లెండింగ్) బ్యాంకు ఋణాలు</u>**

(a) వ్యక్తులకు మరియు SHGల/JLGల మెంబర్లకు తిరిగిఅప్పిచ్చుటకై(ఆన్-లెండింగ్) MFI లకు ఇవ్వబడ్డ బ్యాంకు రుణాలు, ప్రాధాన్యతా రంగం ఋణాల పరంగా ఆయా రంగాల క్రింద వర్గీకరణ కు యోగ్యమౌతాయి, అనగా పరోక్షంగా, వ్యవసాయానికి, సూక్ష్మ, చిన్న మరియు మధ్యస్థ సంస్థలు, మరియు 'ఇతరములు (అదర్స్)' కు. అయితే MFI మొత్తం ఆస్తులు {నగదు, బ్యాంకుల మరియు ఆర్థిక సంస్థల వద్ద నిల్వలు (బ్యాలెన్సులు), ప్రభుత్వ సెక్యూరిటీలు మరియు మనీ మార్కెట్ ఇన్స్ట్రుమెంట్స్ కాకుండా} 85 శాతానికి తక్కువ గాకుండా క్వాలిఫైయింగ్ ఆస్తుల (అసెట్స్) స్వభావం కలిగిఉండాలి. అదనంగా,

వెరశి MFIలు ఇచ్చిన మొత్తం రుణంలో, 50 శాతానికి తక్కువ గాకుండా ఆదాయం సంపాదించే పనులకు కేటాయించబడాలి.

(b) 'క్వాలిఫైయింగ్ ఆస్తి (అసెట్)' అంటే అర్థం MFI చే ఇవ్వబడ్డ ఋణం, ఈ క్రింది లక్షణాలతో కూడిఉంటుంది:

(i) కుటుంబ సంవత్సర ఆదాయం గ్రామాలలో అయితే ₹ 1,00,000/- కు మించకుండా మరియు గ్రామీణ ప్రాంతాలు కాకపోతే ₹ 1,60,000/- కు మించకుండా ఉన్నప్పుడు, ఋణగ్రహీతకు కూర్చబడిన ఋణం.

(ii) ఋణం మొదటి పర్యాయం ₹ 60,000/- లకు మరియు తదుపరి పర్యాయం
₹ 1,00,000/- మించకుండా.

(iii) ఋణగ్రహీత మొత్తం అప్పు₹ 1,00,000/- మించరాదు.

(iv) ఋణం మొత్తం ₹ 15,000/- లకు మించితే ఋణం గడువు 24 నెలలకు తగ్గకుండా, పెనాల్టి లేకుండా బాకీ ముందుగా తీర్చడానికి ఋణగ్రహీతకు హక్కుతో.

(v) హామీ (కొల్లేటరల్) లేని ఋణం

(vi) ఋణగ్రహీత చాయిస్ తో, వారం, పక్షం లేదా నెలసరి వాయిదాలలో ఋణం తిరిగిచెల్లించబడాలి.

(c) ఇంకా, MFIలు ఈ ఋణాలకు ప్రాధాన్యతా రంగం ఋణాలుగా వర్గీకరణ యోగ్యత కోసం, ఈ దిగువన పేర్కొన్న మార్జిన్ మరియు వడ్డీ రేటు, తదితర ' ప్రైసింగ్ మార్గాదర్శకాలు' అమలు పరుస్తాయని బ్యాంకులు హామీఇవ్వాలి:

(i) మార్జిన్ క్యాప్: లోన్ పోర్ట్ ఫోలియో ₹ 100 కోట్లకు మించియున్న MFI లకు, మార్జిన్ క్యాప్ 10 శాతంనకు మరియు ఇతరములకు 12 శాతం ను మించరాదు. వడ్డీ ఖర్చు ను ఋణ బకాయిల నిల్వల పక్షం సరాసరి పైన మరియు వడ్డీ జమ ను క్వాలిఫైయింగ్ ఆస్తుల (అసెట్స్) యొక్క లోన్ పోర్ట్ ఫోలియో బకాయిల నిల్వల పక్షం సరాసరి పైన లెక్క గట్టాలి.

(ii) వ్యక్తిగత ఋణాలపై ఇంటరెస్టు క్యాప్: ఏప్రిల్ 1, 2014 వ తారీఖు నుండి వ్యక్తిగత ఋణాలపై సాలుకు వడ్డీ రేటు - అయిదు అతిపెద్ద వాణిజ్య బ్యాంకుల (ఆస్తుల ద్వారా)

బేస్ రేట్ సరాసరిని 2.75 తో గుణిస్తే వచ్చేది లేదా నిధులు ఖర్చు కు మార్జిన్ క్యాప్ కలుపుకొని, ఏదైతే తక్కువో - దానిని ఉంచాలి. బేస్ రేట్ సరాసరిని భారతీయ రిజర్వ్ బ్యాంక్ నిర్దేశిస్తుంది.

(iii) ఋణ ధర నిర్ధారింపులో మూడు అంశాలను (కాంపోనెంట్లు) చేర్చాలి, అవి (a) స్థూల రుణ మొత్తం లో 1 శాతంకు మించకుండా ప్రాసెసింగ్ ఫీజును (b) వడ్డీ చార్జీ ను మరియు (c) భీమా (ఇన్సూరెన్స్) ప్రీమియం ను

(iv) మార్జిన్ క్యాప్ లేదా ఇంటరెస్టు క్యాప్ లలో ప్రాసెసింగ్ ఫీజును కలుపరాదు.

(v) అసలైన భీమా ఖర్చు మాత్రమే, అనగా రుణగ్రహీత మరియు భర్త/భార్య యొక్క గ్రూప్ ఇన్సూరెన్స్ ఫర్ లైఫ్, హెల్త్ మరియు లైవ్ స్టాకు అసలు ఖర్చును రాబట్టుకోవాలి. IRDA మార్గదర్శకాల ప్రకారం అడ్మినిస్ట్రేటివ్ చార్జీలు రాబట్టుకోవచ్చు.

(vi) చెల్లింపులో ఆలస్యానికి పెనాల్టి విధించరాదు

(vii) సెక్యూరిటీ డిపాజిట్ మార్జిన్లు తీసుకోవాల్సిన అవసరం లేదు.

(d) బ్యాంకులు ప్రతి త్రైమాసం చివరలో MFI నుంచి (i) క్వాలిఫైయింగ్ ఆస్తుల (అసెట్స్)పై, (ii) ఆదాయం సంపాదించే పనులకు అందించిన పెరశి ఋణ మొత్తం పై, మరియు (iii) ప్రైసింగ్ మార్గదర్శకాలు అనుసరింపు క్రైటీరియాను అమలుచేశారని ఛార్టర్డ్ అకౌంటెంట్ నుండి సర్టిఫికెట్ ను పొందాలి.

## X. ప్రాధాన్యతా రంగాల ఋణ లక్ష్యాలను పర్యవేక్షించడం

ప్రాధాన్యతా రంగంనకు నిరంతరం పుష్కలంగా ఋణాలు సునిశ్చితం చేసేందుకు, ప్రాధాన్యతా రంగ ఋణ పర్యవేక్షణ మరింత తరచుగా ఉండేలా బ్యాంకుల అమలుకు ఇపుడున్న వార్షిక ప్రాతిపదిక బదులు త్రైమాసం ప్రాతిపదిక అవుతుంది. ప్రాధాన్యతా రంగాల అభివృద్ధికి సంబంధించిన సమాచారం (డేటా)ను బ్యాంకులు త్రైమాసం మరియు వార్షిక ప్రాతిపదికన సవరించిన రిపోర్టింగ్ ఫార్మాట్ ల ప్రకారం సమకూర్చాలి, అందుకు సంబంధించిన మార్గదర్శకాలు విడిగా జారీచేయబడతాయి.

## XI ప్రాధాన్యతా రంగ లక్ష్యాలను సాధించలేకపోవడం

షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకుల వారికి ప్రాధాన్యతా రంగంనకు ఋణాలు ఇవ్వడంలో తగ్గుదల ఉన్నట్లయితే, వారు NABARD చే ఏర్పాటు చేయబడిన గ్రామీణ మౌళిక సదుపాయాల అభివృద్ధి ఫండ్ (RIDF) లో లేదా NABARD/NHB/SIDBI లచే ఏర్పాటు చేయబడిన మరేయితర ఫండ్ నందైనా కాంట్రిబ్యూషన్ చేయడంకోసం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎప్పటికప్పుడు మొత్తాల కేటాయింపును నిర్ణయిస్తుంది. 2015-16 సంవత్సంనకు గాను, మార్చి 31, 2016 తేదీ నాటి స్థితి ఆధారంగా ప్రాధాన్యతా రంగం లక్ష్యం/ఉపలక్ష్యాల తగ్గుదల అంచనా వేయబడుతుంది. 2016-17 వ ఆర్థిక సంవత్సరం నుండి, ప్రతి త్రైమాసం ముగింపునాటి ప్రాధాన్యతా రంగం లక్ష్యం/ఉపలక్ష్యాల సరాసరి ప్రగతి ఆధారం చేసుకొని, ఆర్థిక సంవత్సరం ముగింపునాటి లక్ష్యపురోగతి నిర్ధారింపబడుతుంది.

RIDF నందు లేక మరేయితర ఫండ్ నందైనా బ్యాంకుల కాంట్రిబ్యూషన్ ల పై వడ్డీ రేట్లను, డిపాజిట్ల గడువు, etc ను భారతీయ రిజర్వ్ బ్యాంకు ఎప్పటికప్పుడు నిశ్చయించుతుంది,

రిజర్వ్ బ్యాంకు వారి బ్యాంకింగ్ పర్యవేక్షణ విభాగం ద్వారా సూచించబడిన వర్గీకరణ తప్పుడు, దేనికైతే అవర్గీకరణం (డి-క్లాసిఫికేషణ్) / వర్గీకరణ తప్పుడు మొత్తం చెందుతుందో తరువాతి సంవత్సరాల్లో వివిధ నిధులకు కేటాయింపులు చేసేటప్పుడు, సర్దుబాటు అవుతుంది / ఆ సంవత్సం ప్రగతి నుండి తీసివేస్తారు.

ప్రాధాన్యతా రంగం లక్ష్యాలు/ఉప లక్ష్యాలు సాధించలేకపోవడం ను వివిధ ప్రయోజనాలకోసం రెగ్యులేటరీ క్లియరెన్సులు/ ఆమోదాలు మంజూరు చేసేటప్పుడు పరిగణనలోకి తీసుకుంటారు.

## XII. ప్రాధాన్యతా రంగ ఋణాల కోసం సామాన్య మార్గదర్శకాలు

ప్రాధాన్యతా రంగం క్రింద అన్ని క్యాటగరీ అడ్వాన్సులకు, బ్యాంకులు కింద పేర్కొన్నసామాన్య మార్గదర్శకాలను అమలుచేయాలి:

**1. వడ్డీ రేటు**

బ్యాంకింగ్ రెగ్యులేషన్ విభాగం వారు ఎప్పటికప్పుడు జారీచేసిన ఆదేశాల ప్రకారం బ్యాంకు ఋణాల పై వడ్డీ రేటు ఉంటుంది.

**2. సర్వీస్ చార్జీలు**

ప్రాధాన్యతా రంగ ఋణాలు ₹ 25,000/- వరకు ఎటువంటి లోను సంబంధిత మరియు అడ్ హాక్ సర్వీస్ చార్జీలు/ఇన్స్పెక్షన్ చార్జీలు విధించకూడదు.

3. **రిసీటు**, మంజూరు/తిరస్కరణ/ పంపకం **రిజిస్టర్**

**బ్యాంకు ఒక రిజిస్టర్ / ఎలక్ట్రానిక్ రికార్డు ను నిర్వహించాలి, అందులో రిసీటు తేదీను,** మంజూరు/తిరస్కరణ/ పంపకం గురించి కారణాలతో సహా వివరాలను రికార్డు చేయాలి.

**4. లోన్ దరఖాస్తు కు (తిరుగు) రసీదు జారీ చేయాలి**

ప్రాధాన్యతా రంగ లోన్ అప్లికేషన్ ను పుచ్చుకొన్నందుకు బ్యాంకులు (తిరుగు) రసీదును జారీ చేయాలి. బ్యాంకు దరఖాస్తుదారుకు ఎప్పటిలోగా తన నిర్ణయాన్ని వ్రాత పూర్వకంగా తెలియచేస్తుందో బ్యాంకు బోర్డులు ఆ కాల పరిమితిని నిర్ధారించాలి.

**XIII. సవరణలు**

ఈ మార్గదర్శకాలు ఎప్పటికప్పుడు ఆర్బిఐ జారీ చేసే తదుపరి సూచనలకు లోబడి ఉంటాయి.

**XIV. నిర్వచనాలు/వివరణలు**

1. తిరిగిఅప్పిచ్చుటకై(ఆన్-లెండింగ్): అర్హతగల మధ్యవర్తి సంస్థలకు తిరిగిఅప్పిచ్చుటకై (ఆన్-లెండింగ్ కోసం)బ్యాంకుల చే మంజూరు చేయబడిన ఋణాలు ప్రాధాన్యతా రంగంలో ఆస్తుల కల్పనకు మాత్రమే . ఆ రకంగా కల్పించిన ప్రాధాన్యతా రంగం ఆస్తుల సరాసరి గడువు (యావరేజ్ మేచూరిటి) బ్యాంక్ ఋణం గడువుతో స్థూలంగా పరిసమాప్తి (కో-టెర్మినస్) కావాలి.

2. కాంటింజెంట్ లయబిలిటీలు / ఆఫ్-బ్యాలెన్సు షీట్ ఐటమ్ లు ప్రాధాన్యతా రంగం లక్ష్యం సాధన లో భాగం కావు. అయితే, ప్రాధాన్యతా రంగ లక్ష్య సాధనను గణించడం

కోసం,  ఇరవై కన్నా తక్కువ శాఖలను (బ్రాంచిలను ) కలిగిన విదేశీ బ్యాంకులకు ప్రాధాన్యతా రంగ ఋణాలతోపాటు  ఋణగ్రహీతలకు అర్హతగల ప్రాధాన్యతా రంగ కార్యకాలాపాల కోసం ఇచ్చిన క్రెడిట్ ఈక్విపేలేంట్ అమౌంట్ ఆఫ్ ఆఫ్-బ్యాలెన్స్ షీట్ ఐటమ్ లను పరిగణనలోకి తీసుకునేందులకు ఐచ్ఛికం(ఆప్షన్)  ఉంది. అటువంటి సందర్భంలో,  ప్రాధాన్యతా రంగానికి ఋణాల లక్ష్యాల గణన కోసం  హారసంఖ్య (డినామినేటర్)  లో క్రెడిట్ ఈక్విపేలేంట్ అమౌంట్ ఆఫ్ ఆఫ్-బ్యాలెన్స్ షీట్ ఐటమ్స్ ( ప్రాధాన్యతా రంగం మరియు ప్రాధాన్యత లేని రంగం రెండూను,  ఇంటర్ బ్యాంక్ గాకుండా) ను ANBC కు కలపాలి.

3. ప్రాధాన్యతా రంగ లక్ష్యం కొరకు  క్రెడిట్ ఈక్విపేలేంట్ అమౌంట్ ఆఫ్ ఆఫ్-బ్యాలెన్స్ షీట్ ఎక్స్పోజరు గణనలో  ఆఫ్-బ్యాలెన్స్ షీట్ ఇంటర్ బ్యాంక్ ఎక్స్పోజర్స్ లను  మినహాయించాలి.

4.  అన్ని కలుపుకొని వడ్డీ (అల్ ఇంక్లుసివ్ ఇంటరెస్ట్) పదం లో  వడ్డీ  (సార్థక వార్షిక వడ్డీ), ప్రాసెసింగ్ ఫీజులు మరియు సర్వీస్ చార్జీలు కూడి ఉంటాయి.

5. ప్రాధాన్యతా రంగం క్రింద మంజూరైన ఋణాలు సమ్మతించిన కార్యకలాపాల కోసమేనని మరియు వినియోగలక్ష్యం (ఎండ్-యూజ్) నిరంతరం పర్యవేక్షింప బడుతుందని బ్యాంకులు హామీ ఇవ్వాలి. ఈ సందర్భంలో, బ్యాంకులు సరిఅయిన అంతర్గత నియంత్రణలు మరియు వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి.